
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 12 అక్టోబర్ 2025 పేజీలు : 14






2 లో..

## బంగారం కోసం మహిళపై దాడి

## నేడు తుంగతుర్తి కి సీఎం
# రేవంత్ రెడ్డి రాక

సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ
దివంగత దామోదర్ రెడ్డికి నివాళులర్పించనున్న సీఎం, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

2 లో..



## రైతు సంక్షేమమే కాంగ్రెస్
# ప్రభుత్వ ధ్యేయం

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరికరాలను పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

2 లో..



# ధన్య వ్యవసాయ పథకం ప్రారంభం

చౌటుప్పల్, అక్టోబర్ 11 ( ప్రజా జ్యోతి ) :


ప్రధానమంత్రి ధన్య వ్యవసాయ పథకం, పప్పు ధాన్యాల స్వాలంబన మిషన్ పథకాలను ప్రధాని నరేంద్ర మోడీ శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించి మాట్లాడారు. ఈ పథకాల ప్రారంభం సందర్భంగా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సభ్యులు శ్రీకాంత్, చప్పిడి సంజీవరెడ్డి, మార్కెట్ కార్యదర్శి రవీందర్ రెడ్డి, రైతులు, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.



## మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై
# రాత పరీక్ష నిర్వహన



వార్త 2లో



# నేడు తుంగతుర్తి కి సీఎం రేవంత్ రెడ్డి రాక

## సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ

## దివంగత దామోదర్ రెడ్డికి నివాళు లర్పించనున్న సీఎం, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

**తుంగతుర్తి, అక్టోబర్ 11,(ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి తెలంగాణ ముఖ్యమంత్రి 11వ రోజు పురస్కరించుకొని ఆదివారం సంతాప సభ తుంగతుర్తి హెడ్ క్వార్టర్ లో నిర్వహించనున్నారని ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్, ఇతర క్యాబినెట్ మినిస్టర్లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభకు రానున్నారని ఆయన తెలియజేశారు. ఈ సంతాప సభకు అభిమానులు దాదాపు 50 వేల మంది రానున్నారని అంచనా వేస్తున్నామని దానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారని ఎస్పీ తెలియజేశారు. ఈ సంతాప సభకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నాయకులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా



సీఎం రేవంత్ రెడ్డి నేడు రానున్నారు. దివంగత మాజీ మంత్రి తుంగతుర్తి, సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా సంతాప సభలో సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం పాల్గొననున్నారు. తుంగతుర్తి లోని స్థానిక జాతీయ రహదారి 365 వద్ద గల స్టేడియంలో సంతాప సభ జరగనున్నది. ఈ సందర్భంగా శనివారం సూర్యాపేట ఎస్పి నరసింహ సంతాప సభ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ... మాజీ మంత్రి రామ్ రెడ్డి నిర్వహించామని తెలియజేశారు. ఆయనతోపాటు దివంగత మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట జిల్లా డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, గుడిపాటి నరసయ్య,సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, పోతు భాస్కర్, డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ నరసింహారావు, ఎస్సై క్రాంతి కుమార్, ఆర్డిఓ, తదితరులు పాల్గొన్నారు.

# బంగారం కోసం మహిళపై దాడి

**హాలియా,అక్టోబర్11(ప్రజా జ్యోతి)**

బంగారం కోసం ఒంటరిగా ఉన్న వృద్ధ మహిళపై దాడి చేసిన సంఘటన అనుముల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తెలిసిన వివరాల ప్రకారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఐతగోని సత్యమ్మ(65) శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఒంటరిగా ఉన్న సత్తెమ్మ పై నరేందర్ అనే వ్యక్తి తీవ్రంగా దాడి చేసి మూడు తులాల పుస్తెలతాడు దోచుకుపోయినట్లు పేర్కొన్నారు. పుస్తెలతాడు దోపిడి చేసిన సమయంలో మహిళ ఎదిరించినప్పటికీ బాధితురాలుపై దుండగుడు దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు పోలీసులు తెలిపారు.గాయపడిన బాధితురాలు సత్తెమ్మ సొమ్మసిల్లి పడిపోయి ఉండడంతో కుటుంబ సభ్యులు వెంటనే హాలియాలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స అందించినప్పటికీ మహిళా పరిస్థితి విషమంగా ఉండడంతో నల్గొండ ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న సీఐ.సతీష్ రెడ్డి,ఎస్ ఐ.సాయి ప్రశాంత్ లు ఘటన స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు.కుమారుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని నిందితుడుని పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సిఐ సతీష్ రెడ్డి తెలిపారు.
రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

# ధాన్యం కొనుగోలు కేంద్రాల పరికరాలను పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

**తుంగతుర్తి, అక్టోబర్ 11,(ప్రజా జ్యోతి):**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా, రైతును రాజును చేసే విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి త్వరలో ప్రారంభం కానున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం కొనుగోలు చేయు ఎంఎస్పి పరికరాలను వైస్ చైర్మన్ చింతకుంట వెంకన్నతో కలిసి పంపిణీ చేసి మాట్లాడారు. రైతులకు అన్ని రకాల యంత్రాలు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనర్లు, మ్యాచర్లు, తార్పాన్లు, కొనుగోలు కేంద్రాలకు నిర్వాహకులు తీసుకుని వెళ్లాలని సూచించారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వము మద్దతు ధర పొందాలని కోరారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తొలి ఏడాదిలోనే ' రైతు రుణమాఫీ' ఎవరికి బోనస్ పథకాలను అమలు చేసిన ప్రజా ప్రభుత్వం ఇప్పుడు రైతు భరోసా పేరుతో తమది రైతు పక్షపాత ప్రభుత్వాన్ని సగర్వంగా చెప్పుకునే విధంగా రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందని అన్నారు. అనంతరం దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో విప్లవం తీసుకొచ్చేందుకు ప్రధాని నరేంద్ర మోడీ స్వీకారం చుట్టిన కొత్త పథకం ప్రారంభ సందర్భంగా మార్కెట్ డైరెక్టర్లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ను వీక్షించారు. రైతులకు అండగా ఉండేందుకు ధాన్య యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భూక్య మధు నాయక్, సగ్గం నర్సయ్య, వాసం వెంకన్న, అమృతమల్లు, బానోత్ శ్రీను నాయక్, సిబ్బంది రమేష్, అఖిల్, లింగరాజు, ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై రాత పరీక్ష నిర్వహన

## ప్రపంచ మానవాళికి ఆదర్శం మొహమ్మద్ ప్రవక్త జీవితం

**భువనగిరి,అక్టోబర్ 11**

(ప్రజాజ్యోతి)శనివారం రోజున భువనగిరి పట్టణంలోని స్థానిక జలీల్ పురా లో గల ఖదీం జామియా ఇస్లామియా అరేబియా పాఠశాలలో జలీల్ పుర మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ రాత పరీక్షలో 120కు మంది అభ్యర్థులు పాల్గొని పరీక్ష రాశారు ఈ సందర్భంగా మజీద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి, ప్రధాన కార్యదర్శి కాజమ్ అహ్మద్, కోశాధికారి రహీముద్దీన్ కమిటీ సభ్యుడు సుజావుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులలో మహమ్మద్ ప్రవక్త యొక్క జీవిత చరిత్రపై అవగాహన కల్పించడం మరియు వారి సూత్రాలను తెలియజేయడం కొరకు ఈ పరీక్ష నిర్వహించడం జరిగింది అని వారు అన్నారు. ప్రతి పౌరుడు మహమ్మద్ ప్రవక్త యొక్క జీవిత చరిత్రను మరియు వారి సూత్రాలను తెలుసుకొని వారు సూచించిన అడుగు జాడల్లో నడిచి కష్టపడి ఇష్టంతో చదివి తమ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోవాలని కోరారు.లి లిచదువు ద్వారానే అభివృద్ధి సాధించవచ్చు అని వారు ఈ సందర్భంగా సూచించారు . మహమ్మద్ ప్రవక్త మానవునికీ మానవనియతను నేర్పారు. మరియు శాంతి మార్గంలో నడవాలని మానవులను సూచించారు కావున మానవులందరూ శాంతి మార్గాన్ని ఎంచుకొని సమాజంలో శాంతియుతంగా ఎదగాలని మరియు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని ఈ సందర్భంగావారు సూచించారు ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన సలహా దారుడు ఉస్మాన్ చౌదరి డాక్టర్ షేక్ హమిద్ పాష ఇషాక్ పురా?న్,మాస్ సైఫుల్లా తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కోసం ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన

## నూతన పథకాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

## ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన రైతులు, అధికారులు, డీలర్లు





**మిర్యాలగూడ,అక్టోబర్ 11,( ప్రజాజ్యోతి ):**

రైతు సంక్షేమం కోసం భారత ప్రభుత్వం శనివారం ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన (పీఎండి డి కె వై) పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించింది. ప్రారంభం కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ఉన్న పీఎం కేవస్ కె కేంద్రాలు ప్రత్యక్ష ప్రసారం చేసింది. దీనిలో భాగంగా శనివారం మిర్యాలగూడ పట్టణంలోని వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమానికి అధికారులు, రైతులు, ఎరువులు విత్తన షాపుల డీలర్లు హాజరయ్యారు. ప్రధాని మోడీ ప్రసంగాన్ని వీక్షించారు. మోదీ మాట్లాడుతూ రైతులను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రాధాన్యత గల ఈ పథకం లో భాగంగా దేశవ్యాప్తంగా 100 “ఆస్పిరేషనల్ అగ్రికల్చరల్ డిస్ట్రిక్ట్‌లను” అభివృద్ధి చేయడం లక్ష్యంగాపెట్టుకుందన్నారు . 2025%-%2031 ఆర్థిక సంవత్సరాల వరకు అమలు చేయబడే ఈ ఆరు సంవత్సరాల ప్రణాళిక ద్వారా వ్యవసాయఉత్పాదకతను పెంచడం, రైతుల ఆదాయాన్నిమెరుగు పరచడం మరియు స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ఉద్దేశ్యంగా పనిచేస్తుందన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు.తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాలలో రైతులు,డీలర్లు ప్రత్యక్ష ప్రసారాన్ని ఉత్సాహంగా వీక్షించారు.వారిలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన విశ్వమిత్ర అగ్రో సర్వీసెస్, రైతు మిత్ర సీడ్స్ అండ్ జనరల్ మర్చెంట్స్,శ్రీ సాయి మహేశ్వర ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్,హాలియా కు చెందిన రైతు మిత్ర, త్రిపురారంకు చెందిన శ్రీ రాజరాజేశ్వరి ఏజెన్సీస్, ఖమ్మం కు చెందిన రామా ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ యాజమాన్యాలు సుమారు 150 మంది రైతులు,డీలర్లు మరియు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని, నూతన పథకానికి తమ మద్దతు తెలియజేస్తూ బ్యానర్లు ప్రదర్శించారు. మిర్యాలగూడ ఏడీఏ (ఇన్‌చార్జ్) ధీరావత్ సైదా నాయక్ మాట్లాడుతూ నూతన పథకం ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన రైతులకు విశేషణాలను అందించి, వ్యవసాయ అభివృద్ధికి మద్దతు ఇవ్వనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎం.డి. షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం - నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం



**నార్కట్ పల్లి, అక్టోబర్ 11( ప్రజా జ్యోతి ):**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా, రైతును రాజును చేసే విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి యువంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం స్పష్టం చేశారు. శనివారం నార్కట్ పల్లి మండల కేంద్రంలోని బ్రాహ్మణ వెల్లంల, కొండపాక నీగూడెం, నెమ్మని, జువ్వి గూడెం, నక్కలపల్లి, బెండలపాడు, పల్లెపాడు, అమ్మనబోలు, బాజ కుంట, అక్కెనపల్లి, గ్రామాలలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ.. రైతులకు అన్ని రకాల యంత్రాలు అందుబాటులో ఉన్నాయని, ప్యాడ్ క్లీనర్లు, మ్యాచర్లు, కార్బన్లు కొనుగోలు కేంద్రాలకు నిర్వాహకులు తీసుకుని వెళ్లాలని సూచించారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం మద్దతు ధర పొందాలని కోరారు. రైతులు దళాలను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రేమోత్ రెడ్డి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తొలి ఏడాదిలోనే ‘ రైతు రుణమాఫీ’ ఎవ్వరికి బోనాస్ పథకాలను అమలు చేసిన ప్రజా ప్రభుత్వం ఇప్పుడు రైతు బారాసా పేరుతో తమది రైతు పక్షపాత ప్రభుత్వాన్ని సగర్వంగా చెప్పుకునే విధంగా రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, అయిత రాజు యాదయ్య, ఏపీఎం యేష మల్ల జీడికలు, సీసీ నరసింహ, మార్కెటింగ్ సి ఆర్ పి స్వాతి, దాసరి రాజు, గడ్డం పశుపతి, వేముల నరసింహ, మాదాసు నరసింహ, మేడ బోయిన బాలరాజ్, పద్మ, అలివేలు, యాదయ్య, రవి, చలపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీల హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - నార్కట్ పల్లి మండలంలో ప్రతి ఇంటికి ఆరు గ్యారెంటీ ల కార్డుల పంపిణీ

**నార్కట్ పల్లి, అక్టోబర్ 11( ప్రజా జ్యోతి ):**

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని 6 గ్యారంటీల హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని బిఆర్ పార్టీ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య సూచనలతో శనివారం మండల కేంద్రంలో గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ఆడపడుచులను , అన్నదమ్ములను, నేరుగా కలిసి ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు పుల్లెంల వెంకట్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో.. నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదేశాలతో వాడవాడలా ఇంటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజ్ఞాపురం శివ, నడింపల్లి మహేష్, శివ, పరశురాం, పాల్గొన్నారు.



# ఎలైట్ క్రికెట్ లీగ్‌లో పారుపల్లి యువకుడు సాయిబాబా

**ఆత్మకూర్ ఎం అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)**

హైదరాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఎలైట్ క్రికెట్ లీగ్‌లో పారుపల్లి గ్రామానికి చెందిన అన్నెబోయిన సాయిబాబా ఖద్దరు అన్న టీంలో పాల్గొని ప్రతిభ కనబర్చాడు. ఈ సందర్భంగా చామల ఫౌండేషన్ చైర్మన్ చామల భాను చందర్ రెడ్డి, ఉదయ చందర్ లకు సాయిబాబాకు తమ టీమ్‌లో చోటు కల్పించారు. ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు చామల బ్రదర్స్‌కి సాయిబాబా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థులు ఆయన విజయంపై హర్షం వ్యక్తం చేశారు.



# అనుమతి లేకుండా ఇసుక డంపింగ్ - సీజ్ చేసిన అధికారులు

**ఆత్మకూరు ఎం, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):**

పోసానికుంట గ్రామ పరిధిలో అక్రమంగా ఇసుక డంపింగ్ చేసిన ఘటన వెలుగుచూసింది. గ్రామ పాలన అధికారులు తెలిపిన వివరాల ప్రకారం వారాల మల్లారెడ్డి తండ్రి సొక్కారెడ్డి పేరు మీద ఉన్న పట్టా భూమి సర్వే నంబర్ 223లో ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను డంపింగ్ చేస్తున్నట్లు సమాచారం అందడంతో అధికారులు ఆ ప్రదేశానికి చేరుకుని పరిశీలించారు. విచారణలో భాగంగా కామునిగూడెంకు చెందిన మాద ఉపేందర్ తన సొంత ట్రాక్టర్ ద్వారా ఇసుక డంపింగ్ చేసినట్లు భూమి యజమాని తెలిపాడు. దీంతో అధికారులు అక్కడ ఉన్న అక్రమ ఇసుకను సీజ్ చేసి సంబంధిత ట్రాక్టర్‌తో పాటు పోలీసులకు అప్పగించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.



# పశువుల వైద్యుడిని నియమించండి సారూ...

**అందుబాటులో ఉండని దావఖానా సిబ్బంది**

**10గంటలకు వస్తారు 2గంటలకే వెళతారు**

**సరైన వైద్యం అందక చనిపోతున్నా జీవాలు**

**వైద్యుడిని నియమించాలని ప్రజల వేసుకోలు**



**పాలక వీడు, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా పాలక వీడు మండలం కృష్ణా, మూసి పరీవాహక




ప్రాంత మంత విశాలమైన అటవీ ప్రదేశం ఎక్కువగా ఉండటం తో ఇక్కడ ఎక్కువగా ప్రజలువ్యవసాయం తో పాటు గా, పశు పోషణ బర్రెలు, గొర్రెలు, మేకలు లు ప్రత్యామ్నాయ ఆదాయంగా కలిగి ఉంటారు. మండలంలో 22గ్రామ పంచాయితీలు ఉన్న ఇక్కడ పశువుల డాక్టర్ లేక పోవటం పై ప్రజలు చాలా ఇబ్బందులు ఎదురోంటున్నారు. మండల కేంద్రంలో, జాన్ పహాడ్ రెండు చోట్ల పశువుల దావఖానాలు ఉన్నాయి. ఈ రెండు చోట్ల సీనియర్ కాంపౌండర్, అటెండర్ ల తో నే సంవత్సరకాలంగా గడుపుతున్నారు.గతంలో ఉన్న డాక్టర్ శ్రీకాంత్ వెళ్లిన దగ్గర నుండి ఇంతవరకు డాక్టర్ ని నియమించక పోవటం తో సకాలంలో పశు వులకు వైద్యం అందక పోవటంతో డాక్టర్ ని నియమించాలని ప్రజలు వేడుకొంటున్నారు.అధిక వర్షాల వల్ల పశువులకు గాలికుంటూ వ్యాధులు, మూతి వాపు వ్యాధులు వచ్చి జీవాలు చనిపోతున్నాయని గొర్రెల కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఒక్కో గ్రామంలో మెడికల్ క్యాంపు లు పెట్టి పశు వులకు టీ కాలు వేయాలని వారు కోరుతున్నారు.

### దావఖానా సిబ్బంది పై పిర్యాదులు

ప్రస్తుతం ఉన్న సీనియర్ కాంపౌండర్, అటెండర్ లు 10గంటలకు వచ్చి 2గంటలకే వెళుతున్నారని, డాక్టర్ లేకపోవటంతో వీరిని పర్యవేక్షణ చేసేవారు లేకపోవాటం తో వారు అందుబాటులో ఉండటం లేదని ప్రజలు అనుకొంటున్నారు. సరైన బైంకి పశు వులను తీసుకొచ్చినా మందులు లేవు అని, రాసి ఇస్తాను తెచ్చుకోఅని, డబ్బులు ఇవ్వ నేను రేపు తెచ్చి వేస్తాను అని చెప్పి డబ్బులు వసులు చేస్తున్నారని ప్రజలు అనుకొంటున్నారు.

# కల్లుగీత కార్మికుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యం

**ఈనెల 28న చౌటుప్పల్‌లో జిల్లా నాలుగో మహాసభ బొలగాని జయరాములు**

**ఆత్మకూరు ఎం అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)**

కల్లుగీత కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి పనిచేస్తున్న కల్లుగీత కార్మిక సంఘం



యాదాద్రి%-%భువనగిరి జిల్లా నాలుగో మహాసభలు ఈనెల 28న చౌటుప్పల్ పట్టణంలోని ఎమ్మెస్ గార్డెన్‌లో ఘనంగా జరగనున్నాయని జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని జయరాములు తెలిపారు. జిల్లాలోని అన్ని కల్లుగీత కార్మిక సోదరులు మహాసభలకు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆత్మకూర్(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల గీత కార్మికులను కలిసి మహాసభలకు ఆహ్వానిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామాల వారీగా సొసైటీ అధ్యక్షులు గీత కార్మికులు మహాసభల విజయానికి సహకరిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేశం, మండల గౌరవాధ్యక్షుడు పంజాల నరసయ్య, మండల అధ్యక్షుడు గడ్డం దశరథ, మండల కార్యదర్శి గుండెగాని ఐలయ్య సొసైటీ అధ్యక్షులు ముద్దసాని పెద్ద శంకరయ్య గౌడ్, పల్సం రాజు గౌడ్, పంజాల నవీన్ గౌడ్, పంజాల సత్తయ్య గౌడ్, భత్తిని నరేష్ గౌడ్, లగ్గాని లక్ష్మీనారాయణ గౌడ్, గంధమల్ల శ్రీను గౌడ్, కట్టకోల చిన్న రాములు, రాగటి యాదగిరి గౌడ్, ముత్యాల మల్లేశం గౌడ్, చెరుకు మల్లేశం గౌడ్, దంతూరి ఎల్లయ్య, గౌడు ఆయిలి కృష్ణ పాల్గొన్నారు.

## స్త్రీలు అన్ని రంగాల్లో పురోగతి సాధించినప్పుడే దేశాభివృద్ధి .. సాధించినప్పుడే -కస్తూరి ప్రభాకర్

**మిర్యాలగూడ, అక్టోబర్ 11,( ప్రజాజ్యోతి ):**

స్త్రీలు అని రంగాల్లో సాధికారిత సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని విద్యావికాస వేదిక కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ అన్నారు.శనివారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లోని బాలికల గురుకుల పాఠశాలలో ప్రపంచ బాలిక దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.



ఈ సందర్భంగా కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే బాలికల విద్య కోసం ఎనలేని కృషి చేయడం జరిగిందని,మొట్టమొదట ఈ దేశంలో బాలికల పాఠశాల స్థాపించిన ఘనత వారికే దక్కుతుందన్నారు. విద్యార్థినిలు నేటి సమాజ పరిస్థితులను అర్థం చేసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని చిన్నచిన్న విషయాలకే కృంగిపోకూడదని అన్నారు. జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్ మ్యాజిక్ ద్వారా సైన్స్ పట్ల అవగాహన కల్పించారు.యువశక్తి సంస్థ చైర్మన్ దారం మల్లేష్ యాదవ్ సామాజిక గీతాలను ఆలపించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కాశీమల్ల ఉమాదేవి,ఉపాధ్యాయని బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏలాంటి విద్యార్హత లేకున్నా టెన్త్ క్లాస్, ఒకే సంవత్సరంలో ఇంటర్ కు అవకాశం

పెన్ పహాడ్ మండలం అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఓపెన్ టెన్త్ ఇంటర్ అడ్మిషన్లు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ రోజు అక్టోబర్ పన్నెండొవ తారీకున చివరి అవకాశం ఉన్నదని లక్ష్య డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసిన వారు పదవ తరగతి పూర్తి చేసుకునే అవకాశం ఉన్నందున ఎలాంటి విద్యార్హత లేకున్న పదవ తరగతి పరీక్షలు రాసుకునే అవకాశం ఉంది,పది పాస్ అయిన వారు ఇంటర్ ఒక్క సంవత్సరంలో పూర్తి చేసుకునే అవకాశంకూడా ఉన్నదని ఈ అవకాశం మళ్లీ రాదని వెంటనే అడ్మిషన్ తీసుకోవాలని తెలియజేశారు. ఇంటర్ లో గ్రూపులు ఎంపీసీ బైపిసి హెచ్ఇసి సైన్స్ మరియు ఆర్ట్ ఇంగ్లీషు మరియు తెలుగు మీడియాలలో అడ్మిషన్లు పొందవచ్చు అని పదవ తరగతికి రాయడం చదవడం వచ్చి 14 సంవత్సరాలు నిండిన వారు పదో తరగతి పూర్తి చేసుకునే అవకాశం ఉందన్నారు. పది పాస్ అయిన వారు ఇంటర్ కేవలం ఒకే సంవత్సరం పూర్తి చేసుకునే అవకాశం ఉన్నందున అడ్మిషన్ కావలసినవారు లక్ష్య డిస్టెన్స్ అకాడమీ బ్రిలియంట్ స్కూల్ పక్కన నయా నగర్ కోదాడ ఫోన్ నెంబర్లు 9542 10 7771, 7981 528312 సంప్రదించాలని వారు కోరారు.



## తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడు వెంకటేష్ మృతి

చౌటుప్పల్, అక్టోబర్ 11 ( ప్రజా జ్యోతి ) : కల్లు గీత కార్మికుడు ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారీ పడి మృతి చెందిన ఘటన చౌటుప్పల్ మండలంలోని పీపల్ పహాడ్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై ఉపేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పీపల్ పాడు గ్రామానికి చెందిన గీతా కార్మికుడు పులనగారి వెంకటేష్ (54) ఉదయం 10 గంటల సమయంలో గ్రామ శివారులోని నల్లంకి బుచ్చయ్య పొలంలో కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు అతడు చెట్టుపై నుంచి జారి కిందపడగా బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి మృతుని కుమారుడు లింగస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లుగా ఎస్ఐ ఉపేందర్ రెడ్డి తెలిపారు.



# ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవు

## ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వ్యాపారాలు చేసుకోవాలి

## కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి





**కోదాడ టౌన్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):**

చిరు వ్యాపారులు రోడ్లను ఆక్రమించి ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించవద్దని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి సూచించారు. శనివారం కోదాడ పట్టణంలో జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి కోదాడ మెయిన్ రోడ్ లో పర్యటించి దుకాణదారులు బోర్డులు ఇతర సామాగ్రి ఏర్పాటు చేయగా వాటిని తొలగించి మరోసారి పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా వ్యాపారాలు చేసుకుంటే మంచిదని తెలిపారు. పట్టణ ప్రజలు ఎదురుకుంటున్న ట్రాఫిక్ ఇబ్బందులను ప్రజల సహకారంతో రోడ్డులపై ఉన్న ఆక్రమణలను తొలిగించి పాదచారాలుకు, వాహనదారులకు ఎదురు అవుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించారు. పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించి ఆక్రమణలను తొలిగించి ట్రాఫిక్ ఇబ్బందులను దూరం చేసిన పోలీస్, మున్సిపల్ సిబ్బందికి వాహనదారులు, ప్రజలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లు నరహరి, సోమపొంగు శ్రీనివాస్, ఉపేందర్ గౌడ్, నాగేందర్, భద్రాచలం, మోహన్ రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ డి ఆర్ కి నాగారం మండల కాంగ్రెస్ నాయకుల నివాళులు.

**నాగారం అక్టోబర్ 11ప్రజా జ్యోతి.**

దివంగత నేత మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి శనివారం తుంగతుర్తి లోని ఆయన నివాసంలో నాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎలమకంటి సోమయ్య శీల కృష్ణమూర్తి తుంగతుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలీపాక సాయికుమార్ మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నాతి శ్రీనివాస్ తాడోజు అజయ్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థలలోనే రుణాలను పొందాలి





## అధిక వడ్డీలకు మోసపోవద్దు .. - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, అక్టోబర్ 11,( ప్రజాజ్యోతి ):**

అధిక వడ్డీ వ్యాపారస్తుల వద్ద రుణాలు తీసుకొని ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ అనుమతి పొందిన బ్యాంకులు, సంస్థల లోనే రుణాలు పొందాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ అర్ ) అన్నారు. శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని శ్రీకృష్ణ మ్యూచువల్ ఎయిడెడ్ పొదుపు క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ బ్యాంక్ ఆరో బ్రాంచ్ ను ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న గృహ అవసరాల కోసం లోన్ యాప్స్ ద్వారా ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ అనుమతి పొందిన బ్యాంకులలోనే రుణాలు తీసుకోవడం ద్వారా నమ్మకంతో పాటు తక్కువ వడ్డీతో తగు సౌకర్యంఉంటుందన్నారు. ఫినో పేమెంట్ బ్యాంక్ తెలంగాణ రీజినల్ హెడ్ ఎస్కే హమీద్, మిర్యాలగూడ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీశైలం యాదవ్ లుమాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాలలోని ప్రజలకు ఈ సొసైటీల ద్వారా సభ్యత్వం తీసుకోవడం వలన పొదుపు ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తూ సభ్యులకు తక్కువ వడ్డీకే రుణాలు అందించడంజరుగుతుందన్నారు. ఫినో పేమెంట్ బ్యాంకు ద్వారా ప్రజలకు వంద రూపాయలకే సేవింగ్ అకౌంట్ ను అందజేయడం జరుగుతుందన్నారు. దీని ద్వారా వందరోజుల ఉపాధి హామీ పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, పీఎం కిసాన్, గ్యాస్ సబ్సిడీ వంటి ప్రభుత్వ పథకాలకు వర్తించే విధంగా తమ సంస్థలో అవకాశంఉంటుందన్నారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ సబ్సిడీలను పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. పొదుపు డిపాజిట్లపై 12 శాతం వరకు వడ్డీ ఇస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు క్లస్టర్ హెడ్ రాజేంద్రప్రసాద్, మేనేజర్ వేణు, నరసింహ,శశిధర్, డైరెక్టర్ భూతం చంద్రశేఖర్,మాజీ కౌన్సిలర్ రుణాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, ఎంపిటిసిల ఫోరం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి,సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## బండ రామారంలో ఇంటింటికి ఆరు గ్యారెంటీల కార్డులు పంపిణీ

**తుంగతుర్తి, అక్టోబర్ 11,(ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ ఆరు గ్యారెంటీ ల హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సూచనలతో శనివారం మండల పరిధిలోని బండ రామారావు గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ఆడపడుచులను, అన్నదమ్ములను, వృద్ధులను, రైతులను నేరుగా కలిసి ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేస్తూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో.. మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశాలతో వాడవాడలా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని రంగాల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ పాలనపై కోపంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు వదిలిపెట్టేది లేదన్నారు. కేసీఆర్ కంటే గొప్పగా అభివృద్ధి చేస్తామని మాయమాటలతో ఆశలు పెంచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఇకపై ఏ ఎన్నికలు వచ్చినా తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఆకారపు భాస్కర్, కొల్లూరి మహేందర్, పులుసు బక్కయ్య, ఉప్పుల వెంకన్న, చల్ల కృష్ణమూర్తి, మంజుల తదితరులు పాల్గొన్నారు.



# మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు.... పట్టణ సీఐ శివశంకర్

## మైనర్లు వాహనం నడిపిన, వారిని ప్రోత్సహించిన ఇక్కట్లు తప్పవు

**కోదాడ టౌన్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):**

మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే బాధ్యులపై చర్యలు తప్పవని






కోదాడ టౌన్ సీఐ శివశంకర్ అన్నారు. శనివారం పట్టణంలో మైనర్ డ్రైవింగ్ చేసినటువంటి 35 ద్విచక్ర వాహనాలు, వాటి నీ డ్రైవ్ చేసిన వ్యక్తులు వారి తల్లిదండ్రులు అందరికీ పట్టణ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చి. అనంతరం ఆయన మాట్లాడారు. రోడ్డు భద్రత, హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కలిగించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. లైసెన్స్, సి-బుక్, ఇన్సూరెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో 90 శాతం ప్రాణాపాయం నుంచి బయట పడవచ్చునని చెప్పారు. కుటుంబ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలను నపడితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు



తప్పవని హెచ్చరించారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలికల హక్కులను సంరక్షించాలి ..ఎస్ఐ గోపికృష్ణ

**పెన్ పహాడ్ మండలం అక్టోబర్ 12(ప్రజా జ్యోతి):**

అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జస్ట్ రైట్స్ యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సదస్సునిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై కష్టాల గోపికృష్ణ, ఎయిడ్ సంస్థ మండల కమ్యూనిటీ సోషల్ మొబైలేజర్ ఒగ్గు సోమన్న మాట్లాడుతూ బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత,వంటి అంశాలపై దృష్టి సారించాలని అన్నారు. బాల్య



వివాహాలు చేయడం నేరమని వాటిని నిర్మూలించాలని తెలిపారు. బాలికల హక్కులను పరిరక్షించాలని, బాలికలపై జరిగే దాడులను హింసలను అరికట్టాలని బాలికల దినోత్సవం సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆసియా జెబినా,ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ షేక్ అలీముద్దీన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# గురుకుల డిగ్రీ కళాశాల సొంత భవనానికిస్థలం పరిశీలన

## రాష్ట్ర బీసీ గురుకులాల కార్యదర్శి బడుగు సైదులు

**నాగార్జునసాగర్ అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)**

రెండు సంవత్సరాలలో నాగార్జునసాగర్ బీసీ గురుకుల ప్రాంగణంలో డిగ్రీ కళాశాలలో సొంత భవనము నిర్మాణానికి స్థలం పరిశీలన శనివారము బీసీ గురుకులంలోని ప్రస్తుతం ఉన్న డైనింగ్ హాల్ పక్కన ఖాళీ ప్రదేశంలో నల్గొండ ఆర్.సి.ఓ స్వప్న,డిగ్రీ ప్రిన్సిపల్ మాధవి లత,గురుకుల ప్రిన్సిపల్ రవికుమార్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర బీసీ గురుకులాల కార్యదర్శి బడుగు సైదులు పరిశీలించారు బీసీ గురుకులంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులకు పక్కా భవనం లేకపోవడంతో విద్యార్థులు అసౌకర్యనికి గురవుతున్న నేపథ్యంలో తాత్కాలికంగా నిడమనూరు కు తరలిస్తున్నామని అన్నారు,సాగర్ గురుకుల ప్రాంగణంలో పక్కా భవనం నిర్మాణం పూర్తి కాగానే డిగ్రీ కళాశాలను యధావిధిగా సాగర్లో కొనసాగిస్తామన్నారు,అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల అవసరాల నిమిత్తం క్యాంపస్ లో ఏర్పాటుచేసిన బోర్లను ప్రారంభించారు. అనంతరం బీసీ గురుకుల పాఠశాల కళాశాలను పరిశీలించి పాఠశాలకు కావలసిన సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు, విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారు ఉంటే వారికి ఆయన సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన కార్యదర్శికి అంతకుముందు సాగర్ గురుకుల ప్రిన్సిపాల్ రవికుమార్ పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు,



# కేంద్ర సహకార బ్యాంక్ లో మార్టిగేజ్ లోన్లు సద్వినియోగం చేసుకోండి - గరిడేపల్లి బ్రాంచ్ సహకార బ్యాంక్ మేనేజర్ రవి కుమార్



**గరిడేపల్లి,అక్టోబర్ 11(ప్రజా జ్యోతి):**

మార్టిగేజ్ లోన్లు సద్వినియోగం చేసుకోవాలని గరిడేపల్లి బ్యాంక్ కేంద్ర సహకార బ్యాంక్ మేనేజర్ రవి కుమార్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని సర్వారం గ్రామంలో నల్గొండ జిల్లా సహకార బ్యాంక్ గరిడేపల్లి బ్రాంచ్ ఆధ్వర్యంలో నగదు రహిత లావాదేవీలు, ఆర్థిక అక్షరాస్యత నాబార్డ్ సౌజన్యంతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గరిడేపల్లి నందు నూతనంగా ఏర్పాటుచేసిన సహకార బ్యాంక్ లో లాకర్స్ అందుబాటులో ఉన్నాయనీ అంతేకాకుండా డిపాజిట్స్ , మార్టిగేజ్ లోన్స్ సద్వినియోగం చేసుకోగలరని కస్టమర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా %రాూజూ% సర్వారం చైర్మన్ పెండెం ముత్యాల గౌడ్, వైస్ చైర్మన్ గుమ్మడేల్లి కృష్ణకుమారి, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్,సంఘ సెక్రటరీ గోపయ్య, డైరెక్టర్లు దొంతగాని యల్లయ్య,పెండెం కోటేశ్వరరావు, కొత్త చంద్రారెడ్డి, గట్టికొప్పుల లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ సాములు వెంక రెడ్డి, మాజీ డైరెక్టర్ కర్నాటి సత్యనారాయణ రెడ్డి, సంఘ సిబ్బంది , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వేశ్య గృహం పై పోలీసుల దాడి

**మిర్యాలగూడ, అక్టోబర్ 11,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో వేశ్యా గృహంపై శనివారం వన్ టౌన్ పోలీసులు దాడి చేశారు. ఎస్సై సైదిరెడ్డి తెలిపిన వివరాల మేరకు రమావత్ విజయ, రమావత్ వినోద్ లు ఆర్గనైజర్లుగా ఇతర ప్రాంతాల నుంచి యువతులను రప్పించి వేశ్య గృహం నిర్వహిస్తుందని విశ్వసనీయ సమాచారంతో తనిఖీ చేయగా, విటుడు మెఘవర్ ముఖేష్ విశాఖపట్నం కి చెందిన యువతి వ్యభిచారం చేస్తూ దొరికినట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఏఎస్ఐ పి. గోపమ్మ, కానిస్టేబుల్స్ సింధు, బి ప్రసాద్ పాల్గొన్నారు. కాగా పట్టణంలో మరోచోట కూడా వేశ్య గృహం పై దాడి జరిగినట్లు, మరికొందరు పట్టుబడినట్లు విశ్వసనీయ సమాచారం.

# మరింత పెరిగిన బంగారం ధరలు

**హైదరాబాద్,**

:బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1, 24, 260కు చేరుకుంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 13, 900కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 24, 410కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 14, 050కి చేరుకుంది. మరోవైపు వెండి కూడా పరుగులు తీస్తోంది. నిన్నటితో పోల్చుకుంటే ఈ రోజు కిలో వెండి ఏకంగా 3000 రూపాయలు పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర 1, 87, 000కు చేరుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో వెండి ధర రూ. 1, 77, 000గా ఉంది.

# ధాన్యం దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం అరుదైన రికార్డు సాధించింది: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**భువనగిరి అక్టోబర్ 11(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

ధాన్యం దిగుబడిలో తెలంగాణా రాష్ట్రం అరుదైన రికార్డు నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి,మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ల సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన రైతాంగ అనుకూల విధానాలతోటే ఇది సాధ్యపడిందని ఆయన స్పష్టం చేశారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ధాన్యం దిగుబడి లో అత్యధికంగా 148.3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా తెలంగాణా నిలబడిందని, తాము అధికారంలోకి వచ్చాక సాగు అయిన మూడు పంటలలో ఒక పంట మరో పంటతో పోటీ పడుతూ మూడు పంటలలోను ధాన్యం దిగుబడి లో రికార్డు సృష్టించిందన్నారు. ఈ వానాకాలంలో 148.3 లక్షల దిగుబడి అందుకు తార్కాణమన్నారు.ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని ఆయన చెప్పారు.22 వేల నుండి 23 వేల కోట్ల వ్యయంతో ధాన్యం కొనుగోలు చేస్తామని ఆయన చెప్పారు. దిగుబడి అయిన మొత్తంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాం కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయించిందని,అందులో 40 లక్షల మెట్రిక్ టన్నుల సన్నాలు, 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డు రకాలు ఉన్నాయన్నారు.ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా 8342 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామన్నారు. అందులో కామారెడ్డి, నిజమాబాద్, మెదక్,సిద్దిపేట, నల్లగొండ జిల్లా కేంద్రాలలో ఇప్పటికే 1205 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాల కల్పనకై అధికారులు ప్రత్యేక దృష్టిసారిస్తున్నారని ఆయన చెప్పారు.ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పై ఈ నెల 16 న హైదరాబాద్ లో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోళ్ల పై ప్రభుత్వం రూపొందించిన విధి విధానాలను ఇప్పటికే క్షేత్ర స్థాయిలో అధికారులకు పంపించామన్నారు.అక్టోబరు 1 న ప్రారంభంఅయిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ జనవరి రెండో వారంలో పూర్తి అవుతాయన్నారు.యాదాద్రి భోనగిరి జిల్లాలో కొనుగోళ్ల అంశాన్ని ఆయన ప్రస్తావిస్తూ రెండు లక్షల 83 వేల 18 ఎకరాల విస్తీర్ణంలో జరిగిన సాగులో 7.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ మంత్రిప్రగడ హనుమంతరావు అధ్యక్షతన జరిగిన ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్,శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మందుల సామ్యేల్,పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, గ్రంధాలయం చైర్మన్ అవేజ్ చిస్తీ, జడ్పీ సీఈఓ శోభా రాణి, ఆర్ డి ఓ లు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ యస్ ఈ రవీందర్,జిల్లా గ్రామీనాభివృద్ది అధికారి నాగిరెడ్డి, పౌర సరఫరా మేనేజర్ హరికృష్ణ సివిల్ సప్లై అధికారి రోజరాణి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# వార్తా పత్రికల్లో అసత్యప్రచారాలు ప్రచురిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

## జిల్లాఎస్పీ శరత్ చంద్రపవార్

**నల్లగొండ అక్టోబర్ 11(ప్రజా జ్యోతి)**

నల్లగొండ జిల్లా వాడపల్లి పోలీస్ ఎస్సై, కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశించినదని పలు పేపర్లలో నల్లగొండ జిల్లా సంచికలో ప్రచురితమైన కథనం పూర్తిగా అవాస్తవమని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు.శనివారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ దామచర్ల మండలం కొత్తపేట తండాకు చెందిన సాయి సిద్దు అనే యువకుడు ఇటీవల యూరియా కోసం ధర్నా చేయగా వాడపల్లి ఎస్సై శ్రీకాం త్ రెడ్డి, కాని స్టేబుల్ విచక్షణారహితంగా కొట్టారని ఆరోపిస్తూ జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేయగా ఈ ఫిర్యాదుకు స్పందించిన మానవ హక్కుల కమిషన్ ఎస్ఐ శ్రీ కాంత్ రెడ్డి, కానిస్టేబుల్ లను వెంటనే విధుల నుంచి తొలగించాలని జిల్లా ఎస్పీని ఆదేశించినది అని వచ్చిన వార్త కథనంలో ఎలాంటి వాస్తవం లేదని జిల్లా ఎస్పీ తెలిపారు. మానవ హక్కుల కమిషన్ నుంచి నాలుగు వారాల్లో సమగ్ర విచారణ చేసి నివేదిక సమర్పించమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వాస్తవ విషయాలు తెలుసు కోకుండా అసత్య ప్రచారాలు వార్తా పత్రికల్లో ప్రచురిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటా మని తెలిపారు.




# గురుకులం లో పూర్వ విద్యార్థులచే వైద్య శిబిరం

## ముఖ్యఅతిథిగా బీసీ గురుకులల రాష్ట్ర సెక్రెటరీ బడుగు సైదులు

**నాగార్జునసాగర్ అక్టోబర్ 11(ప్రజా జ్యోతి)**

మహాత్మా జ్యోతిభాపులే గురుకుల పాఠశాల కళాశాలల ప్రాంగణంలొ నావ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 25 వ నావ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గురుకుల రాష్ట్ర సెక్రటరీ బడుగు సైదులు శనివారము హాజరయ్యారు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాధవి లత,పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు,అనంతరం పాఠశాల ఎన్ సి సి.విద్యార్థులు గౌరవ వందనం పలికారు,ఆ తరువాత గురుకుల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాంగణంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని వైద్యులు విజయవంత గ కృషి చెయ్యాలని అన్నారు,అనంతరం పాఠశాల లోని విషయాలు తెలుసుకొని విద్యార్థి ఎదగటానికి



కావలిసిన భోధనోపాకరణాలు ద్వారా విద్య అందించాలని ప్రతి ఒక ఉపాధ్యాయులు కష్టపడి పదవ తరగతి విద్యార్థులను



రాష్ట్రస్తాయిలొ మన పాఠశాల ఫస్ట్ లొ ఉండాలని ఆర్. సి. ఓ.స్వప్న ను ప్రిన్సిపాల్ రవికుమార్ ను ఆదేశించారు.జూనియర్ కళాశాల విద్యార్థుల తొ కలిసి తీపి గుర్తుకు ఒక ఫోటో దిగిన తర్వాత డిగ్రీ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ జీవితంలో ఎదగాలంటే వారు తీసుకునే నిర్ణయాలు గురించి అడిగి తెలుసుకున్నారు.సాగర్ క్యాంపస్ లొ ఉన్న డిగ్రీ కళాశాల,నూతన భవనం నిర్మించే 2 సంవత్సరాల వరకు నిడమానూర్ కు ఆ తర్వాత తిరిగి సాగర్ క్యాంపస్ లొ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నావ కన్వినర్ భాస్కర్ రెడ్డి,నావ ఫౌండర్ చిట్ల.చక్రపాణి, నావ సెక్రటరీ శివాజీ నావ కోశాధికారి చార్టెడ్ అకౌంటెంట్ సైదులు 25వ వైద్య శిబిరం సమన్వయ కర్త కొత్తపల్లి.నితీష్ ఏన్.ఎస్. ఎస్ కాలేజీ కో ఆర్డినేటర్ నాగరాజు ఎన్.సి.సి.అధికారి,వెంకటేష్,పాఠశాల,కళాశాలఏటీపీ సంతోష్. సరిత,పాఠశాల హెల్త్ సూపర్ వైజర్ రజిని పాఠశాల కళాశాలల పి.ఇ.టీ నర్సింహా,పి.డి.లు అరుణ,జ్యోతి పూర్వ విద్యార్థులు పాఠశాల కళాశాలల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా, ప్రజాస్వామ్య యుతంగా డిసిసి అధ్యక్షుడి ఎంపిక

## ఏఐసిసి మాజీ జనరల్ సెక్రటరీ బిశ్వరంజన్ మహంతి

## పార్టీ విధేయుడికి, సమన్వయంతో పనిచేసే వారికే డిసిసిగా అవకాశం

## జిల్లా అబ్జర్వర్ సంపత్ కుమార్

## గుమ్మల మోహన్ రెడ్డికి అవకాశం కల్పించాలని తీర్మానించిన పార్టీ శ్రేణులు

## డిసిసి కోసం పలువురు దరఖాస్తులు

## గుమ్ములకు మద్దతుగా వినతి పత్రాలు అందజేసిన పార్టీ శ్రేణులు

**నల్గొండ ఆక్టోబర్ 11(ప్రజా జ్యోతి)**

నల్లగొండ డిసిసి అధ్యక్షుని ఎంపిక పారదర్శకంగా, ప్రజాస్వామ్య యుతంగా నిర్వహించడం జరుగుతుందని ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రటరీ విశ్వరంజన్ మహంతి అన్నారు. డిసిసి అధ్యక్షుడు ఎంపికకు సంబంధించి శనివారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంప్ కార్యాలయంలో అబ్జర్వర్ సంపత్ కుమార్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య యుతంగా ,పార్టీ నాయకులు, కార్యకర్త మనోభావాలను, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని డిసిసి అధ్యక్షుని నియామకం చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.అందులో భాగంగానే మొట్టమొ దటగా నల్గొండ నియోజకవర్గంలో మొదటి సమావేశం నిర్వహించామని తెలిపారు. డిసిసి అధ్యక్షుడు నియామకం తర్వాత బ్లాక్,మండల, గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఎంపిక నిర్వహిస్తామని తెలిపారు.జిల్లాలో 10 రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించి డిసిసి అధ్యక్షుడు నియామ కానికి సంబంధించి అందరి అభిప్రాయాలను తీసుకుంటామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ దిశా నిర్దేశంతో పారదర్శకంగా డిసిసి అధ్యక్షుని ఎంపిక చేయడం స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆలోచన కనుగొనంగా పార్టీకి అంకితభావంతో పనిచేసే వారిని,అందరినీ సమన్వయంతో పార్టీని ముందుకు నడిపించే వ్యక్తిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ సమీకరణలను, అభిప్రాయా లను పరిగణలోకి తీసుకొని దరఖాస్తులను ఏఐసిసికి అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎఐసిసి సెక్రటరీ, జిల్లా అబ్జర్వర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య యుతంగా, పారదర్శకంగా డిసిసి అధ్యక్షులను ఎంపిక చేస్తుందని అన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో డీసీసీ అధ్యక్షుల ఎంపికకు సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.పార్టీలో ఎవరైనా డిసిసి అధ్యక్షుని కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. డిసిసి అభ్యర్థి ఎంపికకు సంబంధించి పార్టీ శ్రేణులు వ్యక్తిగతంగా కానీ,సమిష్టిగా కానీ తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చు అని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఇంట్లో కూర్చుని అభ్యర్థిని ఎంపిక చేస్తుందని ఎద్దేవ చేశారు. బిజెపిలో అమిత్ షా కనుసైగాతో అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీలో మాత్రం పారదర్శకంగా డిసిసి నియామకం జరుగుతుందని పేర్కొన్నారు.ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ దిశా, నిర్దేశ ప్రకారం ప్రజాస్వామ్య యుతంగా, పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకు డిసిసి అధ్యక్షుని ఎన్నిక చేయడం జరుగుతుందని చెప్పారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వ్యక్తికి, అందరినీ సమన్వయపరిచే వ్యక్తికి, అందరి అభిప్రాయాలను తీసుకొని డిసిసి అధ్యక్షుడిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. పార్టీలో కష్టపడి పని చేసిన వ్యక్తికి తప్పకుండా న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డికి ఇవ్వాలని నియోజకవర్గ పార్టీ కార్యకర్తలంతా ఏకగ్రీవంగా విశ్వ రంజన్ మహంతి, సంపత్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు ఏకగ్రీవంగా తీర్మానం చేస్తామని తెలిపారు గుమ్మల మోహన్ రెడ్డికి డిసిసి పదవి ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు, పలువురు పార్టీ నాయకుల తరఫున మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ లు వారికి దరఖాస్తులు అందజేశారు. వీరితో పాటు డిసిసి అధ్యక్ష పదవి కోసం పున్న కైలాస్ నేత, కొండేటి మల్లయ్య, దైద రవీందర్ దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, కాల్వ సుజాత, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తిప్పర్తి, నల్లగొండ మాజీ జడ్పిటిసిలు పాశం రామ్ రెడ్డి,వంగూరి లక్ష్మయ్య, టిపిసిసి నాయకులు ఇంతియాజ్ హుస్సేన్,కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, పున్నకైలాస నేత,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్, దైద రవీందర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ బొల్ల వెంకట్ రెడ్డి, దైద రవీందర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూపా, పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజుతో పాటు మాజీ కౌన్సిలర్లు నియోజకవర్గంలోని వివిధ మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు,యువజన కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# చొరబాట్ల వల్లే ముస్లిం జనాభా పెరుగుతోంది

**హైదరాబాద్,**

దేశంలోని కొన్ని ప్రాంతాలలో ముస్లిం జనాభా అసాధారణంగా పెరగడానికి అక్రమ చొరబాట్లే ప్రధాన కారణమని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం రాజకీయ సమస్య కాదని, దేశ భద్రతకు, ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదంగా పరిణమించిందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. 'దైనిక్ జాగరణ్' మాజీ సంపాదకుడు నరేంద్ర మోహన్ స్మారకోపన్యాసంలో అమిత్ షా ఈ మేరకు మాట్లాడారు.కొన్ని రాష్ట్రాల్లోని జనాభా లెక్కలను ఉటంకిస్తూ అమిత్ షా తన వాదనను వినిపించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం అసోంలో ముస్లిం జనాభా పదేళ్లలో 29.6 శాతం పెరిగిందని, చొరబాట్లు లేకుండా ఈ స్థాయిలో వృద్ధి అసాధ్యమని స్పష్టం చేశారు. అదేవిధంగా పశ్చిమ బెంగాల్‌లోని పలు జిల్లాల్లో ముస్లిం జనాభా వృద్ధి రేటు 40 శాతం వరకు, సరిహద్దు ప్రాంతాల్లో ఏకంగా 70 శాతం వరకు ఉందని తెలిపారు. ఇవన్నీ గతంలో జరిగిన చొరబాట్లకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు తమ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తున్నాయని అమిత్ షా తీవ్రంగా ఆరోపించారు. "గుజరాత్, రాజస్థాన్‌లకు కూడా సరిహద్దులు ఉన్నాయి. మరి అక్కడ నుంచి చొరబాట్లు ఎందుకు జరగడం లేదు?" అని ఆయన ప్రతిపక్షా లను ప్రశ్నించారు. చొరబాట్లను అడ్డుకోవడం కేవలం కేంద్ర ప్రభుత్వం లేదా సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) బాధ్యత మాత్రమే కాదని ఆయన స్పష్టం చేశారు. భౌగోళిక పరిస్థితుల కారణంగా అన్ని సరిహద్దు ప్రాంతాల్లో కంచె వేయడం సాధ్యం కాదని, అలాంటి చోట్ల రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అత్యంత కీలకమని అమిత్ షా వివరించారు. అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన వారిని స్థానిక జిల్లా యంత్రాంగం గుర్తించడంలో విఫలమైతే చొరబాట్లను ఎలా ఆపగలమని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ నుంచి వస్తున్న చొరబాట్ల కారణంగానే ఝార?ండ్‌లో ఆదివాసీ జనాభా గణనీయంగా తగ్గిపోతోందని కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు... పిల్లి!:

సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు... నల్లమల పిల్లి" అని ఆయన ఘాటుగా విమర్శించారు. పొరుగు రాష్ట్రాలు కృష్ణా, గోదావరి జలాలను తరలించుకుపోతుంటే తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో సీఎం పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. శనివారం నాడు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పరామర్శించేందుకు ఇటీవల కర్ణాటకకు వెళ్లిన రేవంత్ రెడ్డి, అక్కడి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి శివకుమార్‌తో ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపు అంశంపై ఎందుకు మాట్లాడలేదని హరీశ్ రావు నిలదీశారు. "ఆలమట్టి డ్యాం ఎత్తు పెంచితే తెలంగాణ ఎడారిగా మారుతుందన్న కనీస సోయి రేవంత్ రెడ్డికి లేదు. సొంత పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక ప్రభుత్వంతో రాహుల్ గాంధీ ద్వారా ఒక్క ఫోన్ కూడా చేయించలేని స్థితిలో ఆయన ఉన్నారు" అని విమర్శించారు. ఢిల్లీకి బ్యాగులు మోయడమే కాకుండా, రాష్ట్ర బాగోగులను కూడా పట్టించుకోవాలని హితవు పలికారు.పొరుగు రాష్ట్రాల నీటి వినియోగంపై హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు.

# జిల్లా ప్రజలకు ఒకే చోట అన్ని రకాల న్యాయ సేవలు అందించడం కొరకే నూతన కోర్టు ప్రారంభం

## తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్

**భువనగిరి,అక్టోబర్ 11**

(ప్రజాజ్యోతి)శనివారం రోజు భువనగిరి మండలం రాయగిరి లో







కోర్టు భవన,నిర్మాణానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్,ఆపరేష్ కుమార్ సింగ్ కు వేద పండితులు స్వాగతం పలికారు.అనంతరం పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు.న్యాయస్థాన భవన సముదాయ నిర్మాణ కార్యాలయానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు అన్ని రకాల న్యాయస్థాన సేవలు ఒకేచోట అందించేందుకు,భవన నిర్మాణం చేపట్టడం జరుగు తుందని తెలిపారు. ఫోక్సో, ఫ్యామిలీ కోర్టులనుకలుపుకొని 10o2 కోర్టు లతో భువనగిరి హైదరాబాద్ కు దగ్గర్లో,ఉండి భువనగిరి కోర్టులపై భారం అధికంగా ఉంటుందని దీనికై సాంకేతికంగా,ఇతరుల వనరుల పరంగా ఎంతో అవసరం ఉంటుందని దీనికై త్వరితగతిన భవన నిర్మాణం పూర్తి చేయాలని ఈరోజు ఈ శంకుస్థాపన నిర్వహించటం జరిగిందని,ముఖ్యంగా న్యాయవ్యవస్థలు రాజ్యాంగ లక్ష్యాలను చేరుకోవటానికి ప్రజలకు న్యాయం అందించ టానికి,న్యాయ మూర్తులు న్యాయ వాదులు న్యాయ శాఖలోని ఉద్యోగులు చిత్త శుద్ధితో నైతిక విలువలు కాపాడుతూ,కృషి చేయాలని వ్యవస్థలు ఎంత పటిష్టంగా ఉంటే తద్వారా దేశం పురోగ మిస్తుందని తెలిపి దేశ సాయుధ దళాలు జాతి రక్షణకోసం ముందుండి దేశ సేవ చేస్తున్నారని దానిని మనం ఆశయంగా తీసుకో వాలని వ్యవస్థలపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని అనుస రిస్తూ మనం సేవలు అందిం చాలని తెలిపారు. యాదగిరి గుట్టలో,ఈరోజు మంచిర్యాల జిల్లా శంకు స్థాపనను కూడా వర్చువల్ విధానంలో నిర్వహిం చారు.నేడు జాతీయ బాలికల దినోత్సవము సందర్భంగా న్యాయమూర్తులు బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమములో తెలంగాణ ఉన్నత న్యాయ స్థాన న్యాయమూర్తి మరియు యాదాద్రి భువనగిరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయ మూర్తి కె.శరత్,ఉన్నత న్యాయస్థాన న్యాయ మూర్తులు జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజన జస్టిస్ వి.రామకృష్ణ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయమూర్తి ఎ.జయరాజు మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి.ముక్తిదా,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి మాధవి లత,భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉషశ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్యాంసుందర్,రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి సబిత, భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి రామన్నపేట ప్రధానజూనియర్ సివిల్ జడ్జి సరిత చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి,ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ యం. హనుమం తరావు జిల్లా పరిపాలన యంత్రాంగం రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు,డిప్యూటీ పోలీస్ కమిషనర్ అక్షాంశ్ యాదవ్ జిల్లా పోలీసు యంత్రాంగం భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వెంకటయ్య గౌడ్,కార్యదర్శి బొల్లేపల్లి కుమార్,బార్ అసోసియేషన్ లైబ్రరీ ఇంచార్జ్ సామ రాజేందర్ రెడ్డి,అడ్వకెట్ వెనిల జిల్లాలోని రామన్నపేట చౌటుప్పల్ ,ఆలేరు మరియు భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు,కార్యదర్శులు ఉన్నత న్యాయస్థాన చీఫ్ జస్టిస్ గారికి మరియు న్యాయమూర్తులనుసన్మానించి మెమెంటోలను అందచేసారు.




# పూరన్ ఆత్మహత్యలో దర్యాప్తు ముమ్మరం

## రోహ్తక్ ఎస్పీ నరేంద్ర బిజార్ణియాను తప్పించిన ప్రభుత్వం

**చండీఘడ్,**

హరియాణాలోని సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య కేసుకు సంబంధించి అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఐపిఎస్ అధికారి ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రోహ్తక్ ఎస్పీ నరేంద్ర బిజార్ణియాపై అధికారులు వేటు వేశారు. పూరన్ ఆత్మహత్యకు సంబంధించిన ఎఫ్ఐఆర్లో హరియాణా పోలీస్ డైరెక్టర్ శత్రుజీత్ సింగ్ కపూర్తో పాటు రోహ్తక్ ఎస్పీ నరేంద్ర బిజార్ణియాల పేర్లను చేర్చాలంటూ ఆయన భార్య సీనియర్ ఐఏఎస్ అధికారి అమ్నీత్ కుమార్ డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే ఎస్పీని పదవి నుంచి తొలగిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా.. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ అమ్నీత్ కుమార్కు లేఖ రాశారు. ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకోవడం తనను షాక్కు గురిచేసిందని.. ఎంతో బాధ కలిగించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా న్యాయం కోసం మీరు చేస్తున్న పోరాటానికి కోట్లాది మంది భారతీయులు అండగా ఉన్నారంటూ ఆమె రాసుకొచ్చారు. 52 ఏళ్ల పూరన్ కుమార్ స్వరాష్ట్రం ఆంధ్రప్రదేశ్. మంగళవారం చండీగఢ్లోని తన నివాసంలో ఆయన రివాల్వర్తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీస్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు, ఇతర అధికారులు ఈ కేసులో నిందితులుగా ఉండటంతో తాను ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అమ్నీత్ కుమార్ ఆరోపించారు. దీనిపై పోలీసులు ఎఫ్ఐఆర్ ÷ల్ చేయగా.. అది అసంతృప్తిగా ఉందని, నిందితులందరి పేర్లు చేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.

# ఆ ..ఆటో డ్రైవర్ కోటీశ్వరుడు

## సోషల్ మీడియా పోస్ట్తో షాక్

**బెంగుళూరు,**

సాధారణ ఆటో డ్రైవర్ కోట్లకు పడగలెత్తిన విషయం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఒక ఆటో డ్రైవర్ మహా అయితే రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు సంపాదిస్తుంటాడు. ఇక కొన్నిసార్లు ప్యాసింజర్లు లేకపోతే ఆటోవాలా పరిస్థితి అంతంతే. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితుల్లో రోజంతా కష్టపడుతూ కుటుంబాన్ని అతికష్టం మీద పోషిస్తుంటారు. ట్రాఫిక్లో నానా అవస్థలు పడుతూ, ప్యాసింజర్ల కోసం ఆరాటపడడడంలోనే రోజంతా గడిచిపోతుంది. ఇంటి ఖర్చులు, అప్పులు పోనూ చేతికి మిగిలేది అంతంతే. ఇక తెలుగు రాష్టాల్లో( అయితే చెప్పనక్కర్లేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలైనప్పటి నుంచి ఆటో నడుపుకునే వారి పరిస్థితి మరింత దిగజారింది. తమకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి ఎన్నో సార్లు మొరపెట్టుకున్నారు. ఇదిలా ఉంటే.. ఆటోలో ప్రయాణిస్తున్న ఓ ప్యాసింజర్కు వినూత్న అనుభవం ఎదురైంది. కార్పొరేట్ మేనేజర్ కంటే ఎక్కువగా ఆటో డ్రైవర్ డబ్బులు సంపాదిస్తున్నాడని తెలిసి ఒక్కసారిగా అవాక్కయ్యాడు. కర్ణాటక రాజధాని బెంగుళూరుకు చెందిన ఆకాష్ ఆనందానీ అనే వ్యక్తి ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. పోస్ట్ చూసి షాక్ తింటున్న యూజర్లు షేర్ చేయడంతో అది కాస్త వైరల్గా మారింది.